# ఎందుకు?

"జ్ఞానానికి పరిపూర్ణత్వం లేదని మీ రంటారు?"

"లేదు జ్ఞానం, ఎప్పటికప్పుడు పరిస్థితుల్నిబట్టి లిమిట్ అవుతూ వుంటుంది."

"అయితే ఇప్పుడు మనకు జ్ఞానాన్నిబట్టి నిజం అనుకున్న విషయాలు రేపు 'కావు' అని తేలవచ్చు?"

"ఆహా, సందేహం ఎందుకు?"

"అయితే ఎందుకండి ఈ శ్రమ? ఇప్పుడు యిది నిజం అనుకుని, అహోరాత్రుళ్ళూ కష్టపడటం ఎందుకు? రేపు మళ్ళీ కాదనుకొని, తేలగుడ్లు వెయ్యటం ఎందుకు?" అదే పొరపాటు ఇవాళ మనకున్న జ్ఞానం రేపు తప్పు అని తేలుతుందనుకోవడం కంటె, సంపూర్ణంకాదని తెలుస్తుందనుకోవటం నిజం. ఇప్పుడున్న జ్ఞానాన్ని నమ్మి పనిచెయ్యబట్టి, ఈ జ్ఞానం అసంపూర్ణం అనే జ్ఞానాన్ని పొందగలుగుతున్నాం. అసంపూర్ణంగా వున్న జ్ఞానాన్ని యెప్పటికప్పుడు నింపుకోవటమే అభివృద్ధి. జ్ఞానం అసంపూర్ణం గదా దానిజోలి మనకెందుకనుకుంటే, జ్ఞానమూ లేదు; అభివృద్ధీలేదు."